సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం । 5 । జనవరి । 2024



వణికిస్తున్న చలిగాలులు

మన్యంలో చలిగాలులు వణికిస్తున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మంచు దట్టంగా కురుస్తోంది. 8లో



దళారులకు అమ్మొద్దు

కాఫీ గింజలను దళారులకు అమ్మి మోసపోవద్దని చింతపల్లి జీసీసీ డివిజనల్ మేనేజర్ దేవరాజ్ సూచించారు. 8లో



డీపీవీ విద్యార్థినుల ప్రతిభ

జాతీయస్థాయి కబడ్డీ పోటీలు అండర్ 14 విభాగంలో మోతుగూడెం డీపీవీ స్కూల్ విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. 8లో

న్యూస్‌రీల్

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడిగా చెట్టి పాల్గుణ



సాక్షి, విశాఖపట్నం: వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిగా అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ నియమితులయ్యారు. ఈమేరకు గురువారం కేంద్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

నేటి ఐటీడీఏ స్పందన రద్దు

సాక్షి,పాడేరు: ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం జరగాల్సిన జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేశామని కలెక్టర్ సుమిత్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలెవ్వరు వినతి పత్రాలు ఇచ్చేందుకు శుక్రవారం ఐటీడీఏకు రావొద్దని ఆయన సూచించారు.

పర్యాటక బోట్ల తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న సీఐ వెంకటేశ్వరరావు

దేవీపట్నం: గోదావరిలో పాపికొండలు పర్యాటనకు వెళ్లే బోట్లను రంపచోడవరం సీఐ వి. వెంకటేశ్వరరావు గురువారం తనిఖీ చేశారు. కంట్రోల్ రూమ్ రికార్డులు పరిశీలించి పర్యాటకులకు అవవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ కచ్చితంగా నిబంధనలు పాటించాలని, లైఫ్ జాకెట్లు విధిగా ధరించాలని, పరిమితికి మించి పర్యాటకులను ఎక్కించవద్దని సిబ్బందికి సూచించారు. తనిఖీల్లో దేవీప్నటం ఎస్‌ఐ కేవీ నాగార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

108లో సుఖ ప్రసవం



శిశువును అందజేస్తున్న 108 సిబ్బంది

అడ్డతీగల: మండలంలోని సోమన్నపాలెం నుంచి గురువారం తెల్లవారుజామున అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రానికి 108లో గర్భిణిని తరలిస్తుండగా మార్గంమధ్యలో ప్రసవించింది. అదే గ్రామానికి చెందిన గర్భిణి వానగల దేవి గాయిత్రి పురిటినొప్పులు ఎక్కువ కావడంతో బంధువులు 108కు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న ఈఎంటీ అశోక్‌కుమార్, పైలెట్ కెపినవాజ్, ఆశా వర్కర్ బి.సత్యవతి ఆమెను 108 వాహనంలో తరలిస్తుండగా డి.భీమవరం వద్ద ఆడ శిశువుకు జన్మనిచ్చింది. వీరిలో అడ్డతీల సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. తల్లీబిడ్డ క్షేమంగానే ఉన్నారని 108 సిబ్బంది తెలిపారు.

12 లీటర్ల సారా స్వాధీనం

ముగ్గురి అరెస్టు



నిందితులతో ఎస్‌ఐ సంతోష్‌కుమార్

దుంబ్రిగుడ: నాటుసారాను తరలిస్తున్న ముగ్గురిని బుధవారం అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. ఈనెల మూడవ తేదీన స్థానిక మూడు రోడ్ల జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా గుంటగన్నెల పంచాయతీ లక్క గ్రామానికి చెందిన వంతల భగత్‌రాం, కిల్లో భగవన్, కొర్రా మొత్తి 12 లీటర్ల సారాతో పట్టుబడ్డారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్‌ఐ పేర్కొన్నారు.

అనారోగ్యంతో పేగ పంచాయతీ కార్యదర్శి మృతి



ఈశ్వరరావు (ఫైల్)

చింతూరు: మండలంలోని పేగ గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లాడి ఈశ్వరరావు(29) గురువారం మృతిచెందారు. గత నెలలో అనారోగ్యం బారిన పడిన ఆయన కాకినాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందినట్లు చింతూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాదరావు తెలిపారు. ఈశ్వరరావు మృతిపట్ల పలువురు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సంతాపం తెలిపారు.

10 రోజుల్లో రూ.కోటి

జిల్లాలో పర్యాటక రంగానికి డిసెంబర్ నెల కాస్త ఊపిరి పోసింది. బొర్రా గుహలు, గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్‌ను గత నెల 22 నుంచి 31 వరకు సుమారు 1,25,396 మంది సందర్శించగా రూ.1.05 కోట్లకు పైగా ఆదాయం సమకూరిందని అధికారవర్గాలు తెలిపాయి.

- నందడిగా బొర్రా గుహలు, గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్
- గత నెల 22 నుంచి 31 వరకు భారీగా పర్యాటకుల రాక
- 1,25,396 మంది సందర్శన
- కలిసొచ్చిన డిసెంబర్



బొర్రా గుహల్లో పర్యాటకుల సందడి (ఫైల్)



అరకు గిరిజన మ్యూజియం టికెట్ కౌంటర్ వద్ద బారులు తీరిన సందర్శకులు (ఫైల్)

అనంతగిరి: పర్యాటక శాఖకు గత డిసెంబర్ నెల కాసులు కురిపించింది. గత నెల 22 నుంచి ఈనెల ఒకటి వరకు పర్యాటకులు భారీగా తరలిరావడంతో మంచి ఆదాయం సమకూరింది. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బొర్రాగుహలు, ఐటీడీఏ నిర్వహిస్తున్న ట్రైబల్ మ్యూజియం, పద్మాపురం గార్డెన్ల సందర్శనకు పర్యాటకులు పోటెత్తారు.

గతనెల 22 నుంచి 31 వరకు..

బొర్రాగుహలను 77,613 మంది పర్యాటకులు సందర్శించారు. రూ.70.5 లక్షల ఆదాయం వచ్చింది. ఈనెలలో అత్యధికంగా 24,25,26 తేదీల్లో భారీ సంఖ్యలో బొర్రా గుహలను తిలకించారు. ఆయా తేదీల్లో రోజుకు రూ.8 లక్షలకు మించి రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. 24వ తేదీన 10,243 మంది రాగా రూ.8.39 లక్షలు, 25వ తేదీన 10,871 మంది సందర్శించగా రూ.8.87లక్షలు, 26వ తేదీన 10,188 బొర్రా అందాలను తిలకించగా రూ.8.25 లక్షల ఆదాయం సమకూరిందని బొర్రా మేనేజర్ గౌరీ శంకర్ తెలిపారు.

- గిరిజన మ్యూజియాన్ని 37,433 మంది సందర్శించగా రూ.29.74 లక్షల ఆదాయం వచ్చినట్టు అధికారవర్గాలు తెలిపాయి. గత నెల 24,25,26 తేదీల్లో భారీ సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. 24వ తేదీన 6,317 మంది సందర్శించగా రూ.5.92 లక్షలు, 25వ తేదీన 6,124 మంది తిలకించగా రూ.4.72లక్షలు, 26వ తేదీన 4459 మంది సందర్శించగా రూ.3.20 లక్షలు ఆదాయం వచ్చినట్టు మేనేజర్ మురళీ తెలిపారు.

పద్మాపురం గార్డెన్‌కు అంతంతమాత్రం..

బొటానికల్ గార్డెన్‌కు గుర్తింపు పొందిన పద్మాపురం గార్డెన్‌కు బొర్రాగుహలు, గిరిజన మ్యూజియంతో పోలిస్తే సందర్శకుల సంఖ్య తగ్గింది. ఆదాయం అంతంత మాత్రంగానే వచ్చింది. గతనెల 22,23,24,25 తేదీల్లో 10,250 మంది సందర్శించగా రూ.5.30 లక్షల ఆదాయం వచ్చింది. ఆయా తేదీల్లో 23,24,25న మాత్రమే పర్యాటకుల రాక కాస్త మెరుగ్గా ఉంది. 23వ తేదీన 2550 మంది సందర్శించగా రూ.1.30 లక్షలు, 24వ తేదీన 3900 మంది సందర్శించగా రూ.2 లక్షల ఆదాయం, 25వ తేదీన 2,400 మంది సందర్శించగా రూ.1.30 లక్షల ఆదాయం వచ్చినట్టు మేనేజర్ బొంజుబాబు తెలిపారు.

ప్రతినెలా నిర్వహణకు..

బొర్రా గుహలు 40 మంది సిబ్బంది, నిర్వహణకు రూ.11 లక్షలు, పద్మాపురం గార్డెన్ నిర్వహణ, 32 మంది సిబ్బందికి రూ.4లక్షలు ఖర్చవుతున్నాయి.

అలరించేలా కార్యక్రమాలు

సందర్శకుల రాక పెరుగుతుండటంతో వారిని ఆకట్టుకునేలా ప్రదర్శనల ఏర్పాటుకు కలెక్టర్ సుమిత్‌కుమార్, ఐటీడీఏ పీవో అభిషేక్ ప్రణాళికపరంగా చర్యలు చేపట్టారు. ఈ ఏడాది గిరిజన మ్యూజియంలోని మర్రి కామయ్య కళావేదికపై న్యూఇయర్ వేడుకల్లో భాగంగా గత నెల 30, 31 తేదీల్లో ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శనలకు పర్యాటకుల నుంచి మంచి స్పందన లభించింది. గిరిజన సంప్రదాయానికి అద్దంపట్టేలా ఏర్పాటుచేసిన కార్యక్రమాలకు పర్యాటకులు ఫిదా అయ్యారు.



గిరిజన మ్యూజియంలోని కామయ్య కళావేదికపై థింసా నృత్య ప్రదర్శన (ఫైల్)

సంక్షేమమే లక్ష్యంగా పాలన

- వైఎస్సార్‌సీపీ అరకు పార్లమెంట్ సమన్వయకర్త, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి
- గూడెంకొత్తవీధిలో పండగలా పింఛన్ల పంపిణీ



రాజవొమ్మంగిలో పింఛన్‌ను పంపిణీ చేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి

గూడెంకొత్తవీధి: వైఎస్సార్‌సీపీది మాటల ప్రభుత్వం కాదని సంక్షేమ ప్రభుత్వం అని మరోసారి నిరూపించుకుందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. ప్రభుత్వం తాజాగా అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులకు పెంచిన మొత్తంతో వైఎస్సార్ పింఛను కానుకను గురువారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన గూడెంకొత్తవీధిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. నెలకు రూ.3వేల చొప్పున పింఛను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. కరోనా మహమ్మారి కబళించినా పేదలు ఇబ్బంది పడకూదన్న ఉద్దేశంతో సంక్షేమ పథకాలను కొనసాగించారన్నారు. పెంచిన మొత్తం కారణంగా గూడెంకొత్తవీధి మండలానికి 16 పంచాయతీల్లోనూ ఏడాదికి 7922 మందికి రూ. 29 కోట్లు ఖర్చవుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కుటుంబంలో పింఛనుదారుడు చనిపోతేనే మరొకరికి పింఛను వచ్చేదన్నారు. ఇప్పుడు ఆపరిస్థితి లేదన్నారు. అప్పటిలో జన్మభూమి కమిటీలు లంచాలు తీసుకుని పింఛన్లు మంజూరు చేసేవారన్నారు. అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా అన్ని పథకాలను ప్రభుత్వం పేదలకు అందజేస్తోందన్నారు. వలంటీర్లు ప్రతినెలా ఒకటో తేదీన ఇంటింటికీ వెళ్లి పింఛను అందజేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తమ ప్రభుత్వాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయినకుమారి, జెడ్పీటీసీ శివరత్నం, సర్పంచ్ సుభద్ర, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీలు ఆనంద్ దేముడు, ఎంపీటీసీ నాగమణి, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.



జీకే వీధిలో పింఛను కానుకను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి

పేదల చిరునవ్వే ధ్యేయం: భాగ్యలక్ష్మి

రాజవొమ్మంగి: పేదల ముఖాల్లో చిరునవ్వే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కొత్త పింఛన్లు, పెంచిన వైఎస్సార్ పెన్షన్ కానుకలను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే 6,597 మంది వివిధ సామాజిక పింఛన్లను అందుకుంటున్నారన్నారు. ఈ నెల నుంచి మరో 75 మంది కొత్తగా మంజూరైన పింఛన్లను అందుకోనున్నారని పేర్కొన్నారు. ఒకటో తేదీన తెల్లవారకముందే వలంటీర్లు ఇళ్లకు వెళ్లి అవ్వాతాతలకు పింఛన్లు అందజేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో పింఛను మంజూరుకు ప్రజలు ఎన్నో అవస్థలు పడేవారన్నారు. అలాగే పింఛన్లు జన్మభూమి కమిటీ ఎంపిక చేసిన వారికే దక్కేవన్నారు. నేడు వృద్ధులకు, వితంతువులకు అందజేస్తున్న పింఛను సొమ్ములో ఒక్క పైసా వృథా కాకుండా లబ్ధిదారు చేతికి అందుతోందన్నారు. గతంలో టీడీపీ ఎమ్మెల్యేలు ఈ ప్రాంతంలో ఐదు సార్లు పదవులు చేపట్టారని, వారు పేదవారికి, గిరిజనులకు ఏం చేశారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు ఆసరా పథకం ద్వారా నియోజకవర్గంలో రూ. 80 కోట్ల మేర రుణ మాఫీ జరిగిందని గుర్తు చేశారు. అనంతరం 200 కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు చప్పా చంద్రరాణి, రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, ముసలయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, సర్పంచ్‌లు కొంగర మురళీకృష్ణ, చీడి శివ, సవిరెల చంద్రుడు, ఆగూరి శుభలక్ష్మి, గణలక్ష్మి, ఆదిరాజు, ఎంపీటీసీ సభ్యులు గంగదుర్గ, నిర్మలాదేవి, లోవలక్ష్మి, ఎంపీడీవో విజయరంగారావు, ఎస్‌ఐ వెంకయ్య పాల్గొన్నారు.

మోదమ్మను దర్శించుకున్న కేంద్ర ఉన్నతాధికారి

సాక్షి,పాడేరు: మన్య ప్రజల ఆరాధ్యదైవం పాడేరు మోదకొండమ్మతల్లిని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ డిప్యూటీ సెక్రటరీ మనోజ్‌కుమార్ సింగ్ గురువారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు జరిపారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా ఆయన పాడేరు చేరుకున్నారు.ఐటీడీఏ ఏపీవో ఎం.వెంకటేశ్వరరావు,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు ఘన స్వాగతం పలికారు. ఆయనను సత్కరించారు. అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.



మనోజ్‌కుమార్‌సింగ్‌కు మోదమ్మ చిత్రపటాన్ని అందజేస్తున్న కొట్టగుళ్లి సింహాచలంనాయుడు

మిరియం రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

స్పైసెస్ బోర్డు ఫీల్డు అధికారి కల్యాణి

అరకులోయ రూరల్: మిరియం రైతుల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని స్పైసెస్ బోర్డు సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ కల్యాణి తెలిపారు. మండలంలో చిన్నలబుడు పంచాయతీ తుడుము, దొరవలస గ్రామాల్లో గురువారం మిరియం రైతులకు సాగు విధానాలపై కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల తోపాటు పరిశుభ్రతపై కూడా చైతన్యం వచ్చేలా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో మిరియం సాగు విస్తీర్ణం రోజురోజుకు పెరుగుతోందన్నారు. రైతులకు సాగు విధానాలపై అవగాహన లేకపోవడంతో ఆశించినస్థాయిలో దిగుబడి సాధించలేకపోతున్నారన్నారు. మిరియాన్ని వలిచే యంత్రాలను రాయితీపై అందిస్తామన్నారు. నాణ్యమైన దిగుబడి సాధించేలా తమ వంతు కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన అధికారి శిరీష, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న కల్యాణి

ఉన్నతాధికారుల చొరవతో సమస్య పరిష్కారం



చింతూరు గ్రామసభలో మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విక్టర్‌బాబు



కూనవరంలో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

చింతూరు: అవార్డు ఎంక్వైరీలో భాగంగా చింతూరులో నిర్వహిస్తున్న గ్రామసభల్లో నిర్వాసితులు అభ్యంతరం వ్యక్తం చేసిన ఓ సమస్య కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీవో కావూరి చైతన్య చొరవతో పరిష్కారమైంది. గ్రామసభల్లో భాగంగా గృహ యజమానుల ఓనర్‌షిప్ నిరూపణకు పోలవరం అధికారులు ధ్రువపత్రాలను స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా గృహ యజమానులతో కొన్ని పత్రాలపై సంతకాలు చేయించుకుంటున్నారు. ఈ పత్రాలకు సంబంధించి ఫాం–సీతో పాటు నష్టపరిహారం చెల్లింపు, చెక్కు అందచేత, భూమి అప్పగింత రసీదు పత్రాలను పూరించకుండానే ఖాళీ పత్రాలపై సంతకాలు చేయించడంపై నిర్వాసితులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి, సర్పంచ్ కారం కన్నారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, కోట్ల కృష్ణ, పాత్రికేయులు కలెక్టర్, ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఐటీడీఏ పీవో వెంటనే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విక్టర్‌బాబును పిలిచి పూర్తిచేయని ఖాళీ పత్రాలపై నిర్వాసితులతో సంతకాలు చేయించవద్దని, ఇప్పటికే సంతకాలు చేసిన పత్రాలను వెంటనే తిరిగి ఇచ్చేయాలని ఆదేశించారు. దీంతో సమస్య పరిష్కారం కాగా గురువారం జరిగిన గ్రామసభలో నిర్వాసితులు అభ్యంతరం వ్యక్తం చేసిన పత్రాలు లేకుండానే గృహాల యజమానుల నుంచి సంతకాలు సేకరించారు. మరోవైపు బుధవారం సేకరించిన పత్రాలకు సంబంధించి గురువారం జరిగిన గ్రామసభలో సంబంధిత యజమానుల సమక్షంలో అభ్యంతర పత్రాలను తొలగించారు. గురువారం స్థానిక బీసీ కాలనీలో నిర్వహించిన గ్రామసభలో ఆరు క్లస్టర్లలోని 347 గృహాలకు సంబంధించి 289 దరఖాస్తులు వచ్చినట్లు అధికారవర్గాలు తెలిపాయి.

కూనవరం: పోలవరం ముంపు గృహాలు, కట్టడాలు, చెట్లకు సంబంధించి గురువారం పోలవరం అధికారులు అవార్డ్ ఎంక్వైరీ నిమిత్తం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో గ్రామసభ నిర్వహించారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కూనవరం యూనిట్ డిప్యూటీ తహసీల్దార్ నాగబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలో 550 దరఖాస్తులు స్వీకరించారు. సీనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, వీఆర్వో పిట్టల వెంకన్న, ఇన్‌చార్జి కార్యదర్శి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



పీవీటీజీలకు పక్కా గృహాలు

- ఐటీడీఏ పీవోలు అభిషేక్, సూరజ్ గనోరే
- మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ డిప్యూటీ సెక్రటరీ మనోజ్‌కుమార్ సింగ్



హుకుంపేట మండలం సోడ గ్రామంలో మాట్లాడుతున్న పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్

హుకుంపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలమేరకు అర్హులైన పీవీటీజీలకు ప్రధాన మంత్రి జనజాతీ ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం కింద పక్కా ఇళ్లు మంజూరు చేయడంతో పాటు ప్రతీ ఇంటి వద్ద తాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యం కల్పిస్తుందని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో వి.అభిషేక్ చెప్పారు. మండలంలోని పాతకోట పంచాయతీ సోడ గ్రామంలో ప్రధాన మంత్రి జన్‌మన్ పథకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వ పథకాల క్యాలెండర్, ఆయుష్మాన్ భారత్ కార్డులను గిరిజనులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆదివాసీల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయని, ఇందులో భాగంగా ప్రతి ఒక్కరికి పక్కా ఇళ్లు మంజూరు చేసిందన్నారు. గ్రామాల్లో సచివాలయం ఇంజినీర్ల ద్వారా నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.1.20లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.80.వేలు, ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రూ.39వేలు మొత్తం రూ.2.39లక్షలు

ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఇళ్ల మంజూరుకు సంబంధించి అన్ని ధ్రువపత్రాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆధార్ అప్‌డేట్, జన్‌ధన్ బ్యాంకు అకౌంట్‌లు చేసేందుకు గ్రామాల్లో అధికారులు పర్యటిస్తారని, సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీంతో పాటు ప్రతి ఇంటికి కుళాయి, గ్రామాల్లో రహదారులు, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీవో వెంకటరావు, హౌసింగ్ ఏఈ గౌరీశంకర్, ఈవోపీఆర్డి అప్పలరాజు, సర్పంచ్ పాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొండరెడ్డిలకు గృహాలు

రంపచోడవరం: ఏజెన్సీలో కొండరెడ్డి గిరిజనులకు నివాస గృహాలు, మౌలిక వసతులు కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ డిప్యూటీ సెక్రటరీ మనోజ్‌కుమార్‌సింగ్ అన్నారు. రంపచోడవరం మండలం కొయ్యలగూడెం గ్రామంలో పీఎం జన్‌మన్ పథకం ద్వారా కొండరెడ్డిలకు గృహాల నిర్మాణం కోసం గురువారం గ్రామసభ నిర్వహించారు.

ఆయన మాట్లాడుతూ నిరుపేద కొండరెడ్డి గిరిజనుల అభివృద్ధి కోసం జన్‌మన్ పథకం ద్వారా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆయా గ్రామాల్లో పక్కా రోడ్లు,, అంగన్‌వాడీ కేంద్రాలు, విద్యుత్ సౌకర్యం వంటి అనేక వసతుల అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే మాట్లాడుతూ కొండరెడ్డి గిరిజనులకు గృహాలు, వసతుల ఏర్పాటుకు సర్వే జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐఈసీ కార్డులు గిరిజనులకు అందజేశారు. ట్రైకార్ జీఎం మణికుమార్, ఏపీవో సీహెచ్ శ్రీనివాసరావు, ఎంపీడీవో హరికృష్ణ, ఎంపీటీసీ పాపారావు,



కార్డులు అందజేస్తున్న కేంద్ర ప్రభుత్వ అధికారి మనోజ్ కుమార్‌సింగ్, రంపచోడవరం పీవో సూరజ్‌గనోరే



కొయ్యలగూడెంలో జరిగిన కార్యక్రమంలో మంజూరైన సంక్షేమ పథకాల కార్డులను చూపిస్తున్న ఆదివాసీలు

తదితరులు పాల్గొన్నారు. ఏజెన్సీలో ఇళ్లు లేని కొండరెడ్డి గిరిజనులను గుర్తించాలని ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ సమావేశపు హాలులో గురువారం సాయంత్రం ఎంపీడీఓలు, విద్యుత్ శాఖ అధికారులు, ఇంజనీరింగ్, వైద్య, వ్యవసాయ, వెలుగు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్, విద్యుత్ సమస్యలు, పీఎం కిసాన్ వంటి పలు అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వణికిస్తున్న చలిగాలులు

సాక్షి,పాడేరు: మన్యంలో ప్రజలను చలిగాలులు వణికిస్తున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానంలో 11.1డిగ్రీలు, అరకులోయ కాఫీ బోర్డు వద్ద 12 డిగ్రీలు,పాడేరు మండలం మినుములూరు కాఫీ బోర్డు వద్ద 13డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు గురువారం నమోదయ్యాయి.చలిగాలులు తీవ్రతతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.గ్రామాల్లో చలిమంటలను ఆశ్రయించి ఉపశమనం పొందుతున్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank — ఎఆర్ఎమ్ బ్రాంచ్ (13591) #30-15-141, 2వ అంతస్తు, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-20. ☎ 0891-2724155

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత:** (1) M/s శ్రీ జైన్ డ్రై ఫ్రూట్స్, ప్రొప్రయిటర్: శ్రీ ఆషిక్ జైన్, హామీదారులు: (1) శ్రీ నిఖిల్ జైన్ మరియు (2) శ్రీ ప్రకాష్ ఎమ్ జైన్ వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ. **1,27,93,652.57** (అక్షరాల ఒక కోటి ఇరవై ఏడు లక్షల తొంభై మూడు వేల ఆరు వందల యాభై రెండు రూపాయలు మరియు యాభై ఏడు పైసలు), మొత్తంను సదరు నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది 03.08.2023 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **03.01.2024న తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి తేది. 31.12.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. **1,34,06,719.19** + ఛార్జీలు మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

స్థిరాస్తి వివరములు:
ఆంధ్రప్రదేశ్ – 531031, విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి సబ్-రిజిస్ట్రీ జిల్లా, అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, అనకాపల్లి రెవిన్యూ డివిజన్, కశింకోట మండలం, బయ్యవరం గ్రామ పంచాయితీ, బయ్యవరం గ్రామం, ఎస్. నెం. 663/17 లోని భూమిని మెట్ట భూమిగా మార్పుబడిన తరువాత పట్టా నెం. 1718 గల శ్రీ ఆషిక్ జైన్ పేరునగల ఎ. 0.90 సెంట్లు లేదా 0.360 హెక్టార్లు. హద్దులు: తూర్పు: ఉమ్మడి దారి, పడమర: మింకా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మెట్టభూమి, ఉత్తరం: శ్రీ నిఖిల్ జైన్ యొక్క మెట్ట భూమి, దక్షిణం: శ్రీ ఆషిక్ జైన్ యొక్క మెట్ట భూమి.

తేది: 03.01.2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — ఎఆర్ఎమ్ బ్రాంచ్ (13591) #30-15-141, 2వ అంతస్తు, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-20. ☎ 0891-2724155

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత:** M/s. మార్వెల్ ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ నిఖిల్ జైన్, హామీదారులు: (1) శ్రీ ప్రకాష్ మూల్‌చంద్ జైన్, (2) శ్రీ ఆషిక్ జైన్ వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ. **1,42,36,324.94** (అక్షరాల ఒక కోటి నలభై రెండు లక్షల ముప్పై ఆరు వేల మూడు వందల ఇరవై నాలుగు రూపాయలు మరియు తొంభై నాలుగు పైసలు), మొత్తంను సదరు నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది 03.08.2023 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **03.01.2024న తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి తేది. 31.12.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. **1,51,16,972.09** + ఛార్జీలు మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

స్థిరాస్తి వివరములు:
ఆంధ్రప్రదేశ్-531031, అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, అనకాపల్లి రెవిన్యూ డివిజన్ మరియు ఎస్ఆర్డీ, విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి, కశింకోట మండలం, అమ్మాదులపాలెం పంచాయితీ, బయ్యవరం గ్రామం, ఎస్. నెం. 663/17, పట్టా నెం. 1718, మెట్ట భూమిగా మార్పుబడిన, శ్రీ నిఖిల్ జైన్ పేరున గల ఎ. 0.85 సెంట్లు లేదా 0.340 హెక్టార్లు లేదా 4114 చ.గు. భూమి. హద్దులు: తూర్పు: ఉమ్మడి దారి, పడమర: మింకా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఒమ్మిరాజు మరియు ఇతరుల మెట్టభూమి, ఉత్తరం: ఉమ్మడి దారి, దక్షిణం: ఆషిక్ జైన్ యొక్క మెట్ట భూమి.

తేది: 03.01.2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — ఎఆర్ఎమ్ బ్రాంచ్ (13591) #30-15-141, 2వ అంతస్తు, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-20. ☎ 0891-2724155

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత:** M/s జైన్ అగ్రో ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్, అధీకృత సంతకందారు/పార్టనర్లు: (1) శ్రీ ఆషిక్ జైన్ మరియు (2) శ్రీ ప్రకాష్ ఎమ్ జైన్, హామీదారు: శ్రీ నితేష్ కుమార్ బొహ్రా వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ. **2,69,71,067.97** (అక్షరాల రెండు కోట్ల అరవై తొమ్మిది లక్షల డెబ్బై ఒక్క వేల అరవై ఏడు రూపాయలు మరియు తొంభై ఏడు పైసలు), మొత్తంను సదరు నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది 03.08.2023 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **03.01.2024న తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి తేది. 31.12.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. **2,87,49,715.70** + ఛార్జీలు మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

స్థిరాస్తి వివరములు:
ఆంధ్రప్రదేశ్ - 531031, విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి, అనకాపల్లి రెవిన్యూ డివిజన్ మరియు ఎస్ఆర్ఓ, కశింకోట మండలం, బయ్యవరం పంచాయితీ, బయ్యవరం గ్రామం, పట్టా నెం 1717 మరియు 1718, ఎస్.నెం .663/17 లో ఆషిక్ జైన్ పేరునగల ఎ. 2.50 సెంట్లు లేదా 1.00 హెక్టార్లు (రెండు ఐటమ్‌లుగా ఉన్నది) మెట్ట భూమిగా మార్పుబడినది. హద్దులు: తూర్పు: ఉమ్మడి దారి, పడమర: మింకా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఒమ్మిరాజు మరియు ఇతరుల మెట్టభూమి, ఉత్తరం: కర్రి అనంత లక్ష్మి సత్యవతి మెట్టభూమి, దక్షిణం: ఆషిక్ జైన్ మెట్టభూమి.

తేది: 03.01.2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — ఎఆర్ఎమ్ బ్రాంచ్ (13591) #30-15-141, 2వ అంతస్తు, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-20. ☎ 0891-2724155

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత:** M/s. జైన్ అగ్రో ఫుడ్స్, అధీకృత సంతకందారు/పార్టనర్లు: 1. శ్రీ నితేష్ కుమార్ బొహ్రా మరియు 2. శ్రీ ఆషిక్ జైన్, హామీదారు: శ్రీ ప్రకాష్ ఎమ్ జైన్ వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ. **5,17,08,928.82** (అక్షరాల ఐదు కోట్ల పదిహేడు లక్షల ఎనిమిది వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది రూపాయలు మరియు ఎనభై రెండు పైసలు), మొత్తంను సదరు నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది 03.08.2023 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **03.01.2024న తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి తేది. 31.12.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. **5,50,69,909.06** + ఛార్జీలు మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

స్థిరాస్తుల వివరములు:
ఆస్తి నెం-1: ఆంధ్రప్రదేశ్ - 531031, విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, అనకాపల్లి రెవిన్యూ డివిజన్, అనకాపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా, కశింకోట మండలం, అమ్మాదులపాలెం పంచాయితీ, బయ్యవరం గ్రామం, ఎస్.నెం.663/18 లో శ్రీ ఆషిక్ జైన్ పేరునగల ఎ. 3.02 సెంట్లు లేదా 1.200 హెక్టార్ల భూమి. హద్దులు: తూర్పు: బండి దారి, పడమర: మింకా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఒమ్మిరాజు మరియు ఇతరుల మెట్టభూమి, ఉత్తరం: ఎస్.నెం.663/17 అమ్మకందారుని మెట్ట భూమి, దక్షిణం: కొండ మరియు బండి దారి.
ఆస్తి నెం-2: ఆంధ్రప్రదేశ్-533406, తూర్పుగోదావరి జిల్లా, రౌతులపూడి మండలం, తుని, వరుపాక గ్రామ పంచాయితీ మరియు జాయింట్ రిజిస్ట్రార్ ఆఫీస్, కోదూరు గ్రామం, ఎస్.నెం.102/5, మునుపు "ఎస్ఎస్ఎస్ ఆగ్రో ఫుడ్స్" మేనేజింగ్ పార్టనర్ మాసిరెడ్డి వెంకట సూరి, ప్రస్తుతం M/s. జైన్ ఆగ్రో ఫుడ్స్ పేరునగల ఎ. 0.36 సెంట్లు లేదా 0.144 హెక్టార్లు లేదా 1742.40 చ.గు. లేదా 1463.61 చ.మీ. మరియు అందులోవున్న రెండు ఎసిసి షెడ్స్ ప్లింత్ ఏరియాలు 3388 చ.అ. మరియు 2655 చ.అ. కలిపి మొత్తం 6043 చ.అ. మరియు 6372 అర్ఎఫ్‌టి ప్రహరీగోడకోసున్నది. హద్దులు: తూర్పు: అల్లు గంగరాజు భూమి, పడమర: గుంటబోయిన శేషువులు భూమి, ఉత్తరం: పంటకాలువ, దక్షిణం: రోడ్డు.

తేది: 03.01.2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

విశాఖ-కిరండూల్ రైలుకు మరో విస్టాడోమ్ కోచ్

తాటిచెట్లపాలెం: అరకు వ్యాలీ ప్రయాణికుల, పర్యాటకుల సౌకర్యార్థం విశాఖ-కిరండూల్ - విశాఖ రైలుకు మరో విస్టాడోమ్ కోచ్‌ను అదనంగా జత చేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఏకే త్రిపాఠి తెలిపారు. విశాఖ-కిరండూల్(08551) పాసింజర్ స్పెషల్ రైలుకు ఈ నెల 5,6,7,12,14,19,20,21,26,27,28వ తేదీల్లోను, తిరుగు ప్రయాణంలో కిరండూల్‌లో బయల్దేరే కిరండూల్ -విశాఖ (08552) పాసింజర్ స్పెషల్ రైలుకు ఈ నెల 6,7,8,13,14, 15,20,21,22, 27,28,29వ తేదీల్లోనూ విస్టాడోమ్ కోచ్‌ను అదనంగా జతచేస్తున్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో ఉపాధ్యాయుడి ప్రతిభ

ఎటపాక: హైదరాబాదులో ఇటీవల జరిగిన 10వ మాస్టర్స్ నేషనల్ అథ్లెటిక్స్ చాంపియన్ పోటీల్లో మండలానికి చెందిన ఉపాధ్యాయుడు నాగిరెడ్డి ప్రతిభ కనబరిచారు. గత డిసెంబర్30,31 తేదీల్లో జరిగిన ఈ పోటీల్లో షాట్‌పుట్ విభాగంలో రెండు, జావెలిన్ త్రోలో ఒకటి చొప్పున బంగారు పతకాలను ఆయన సాధించారు. 45 సంవత్సరాల వయసు విభాగంలో ఈ పోటీలు జరిగాయన్నారు.



బహుమతి అందుకుంటున్న టీచర్ నాగిరెడ్డి

ఈయన మండలంలోని నల్లకుంట ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్నారు.

డీఏవీ విద్యార్థినుల ప్రతిభ

- జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో ద్వితీయ స్థానం
- సిల్వర్ మెడల్ కైవసం

మోతుగూడెం: ఢిల్లీలో ఘజియాబాద్ స్టేడియంలో గురువారం జరిగిన జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో అండర్ 14 విభాగంలో మోతుగూడెం డీఏవీ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. ద్వితీయస్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు. డీఏవీ పాఠశాల హెచ్‌ఎం ఎం. రఘురాం, సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజినీరు, ఎల్ఎంసీ చైర్మన్ బొడ్డు శ్రీధర్, ప్లాంట్ మేనేజర్ భీమవరం బాలకృష్ణ, డీఈటీ వరప్రసాద్, ఈఈ వరప్రసాద్, మోతుగూడెం ఎస్ఐ బి.గోపాలరావు మోతుగూడెం సర్పంచ్ సీత, ఎంపీటీసీ నాగేశ్వరరావు, లోయర్ సీలేరు ఏపీ జెన్‌కో స్పోర్ట్స్ సెక్రెటరీ సతీష్ రాఘవన్, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ డైరెక్ట్ 10th, One Sitting Inter, B.A, Degree, PG, BBA, BCA, MBA, MCA, Diploma, B.Tech, M.Tech, D.Pharma, B.Pharma, B.SC (Arg), B.SC (Nursing), BEd, BL, Ph.D Eligible for All Govt Jobs, Furthier Studies and Abroad. Ph: 83417 74299 [V- 796966]

■ Distance Education అడ్మిషన్స్ జరుగుచున్నవి. AU, Nagarjuna, KL యూనివర్సిటీలలో డిగ్రీ, PG, MBA, MCA, కంప్యూటర్ కోర్స్ Etc., కలవు. ఫోన్ : 79972 96796, 76720 08595 [V-11804]

■ One Sitting, 10th, Inter, Degree, B.Tech., (All Groups) Diploma, I.T.I., భీమవరం, కాంటాక్ట్ : 96669 63197, 96425 75794. [P-772864]

■ Single Sitting : 10th, 12th, BA, B.Com, B.Sc, MA, MCom, MSc, MBA, BBA, BCA BTECH, DIPLOMA, AGRICULTURE, PHARMACY, NURSING (for drop outs/ Backlogs) from UGC recognised Universities CALL : 73383 76874 [R-221]

Real Estate

FLAT FOR SALE
■ 2 BHK 1000 sft. Flat North Facing, Near to NH-16, Sakethapuram, Near Kakaninagar, NAD Junction. 2 Wheeler Parking, Ph: 94946 66990 [V- 2326]

PLOT FOR SALE
■ కమర్షియల్ Plots ఫర్ సేల్ : అనకాపల్లి జిల్లాలో హైవే ఫేసింగ్ నాగార్జున సిమెంట్ ఎదురుగా తాళ్ళపాలెం VMRDA అప్రూవల్‌తో అతి తక్కువ ధరకు. ఫోన్ : 90003 52156 [V-797107]

■ ఫ్లాష్... ఫ్లాష్... కశింకోట హైవేలో నూకాలమ్మ గుడి వద్ద ఓపెన్ ప్లాట్స్. సెంటు 6 లక్షలు మాత్రమే సంప్రదించండి. ఫోన్ : 96666 87434 [V- 11516]

www.sakshi.com

Services

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11342]

SEPTIC TANK CLEAN
■ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఐరుగుపారుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 27171 [V-2332]

TRAVELS
■ కాశీ, షిరిడి, రామేశ్వరం, భద్రాచలం, పూరి, రాయగడ వంటి యాత్రలు చేయాలనుకున్నవారు శ్రీ శివరామ టూర్స్ & ట్రావెల్స్ నందు సంప్రదించగలరు. ఫోన్ : 85005 53912 [V-6366]

Wanted

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1167580]

■ ప్రముఖ షాపింగ్ మాల్‌లో పార్ట్ టైం జాబ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. వయస్సు : 19-30, జీతం - 10,000-12000. ఎటువంటి ఫీజు లేదు. టార్గెట్స్ లేవు. ఫోన్ : 97046 37370, 97051 94330 [V-26463]

■ Work From Home contact any Graduate and need Primary Teachers for Reputed World School Contact Female only Gajuwaka / Kurmannapalem. Send Resume to ph : 77939 88543 [V- 6365]

■ సువర్ణభూమి సంస్థలో పార్ట్ టైం / ఫుల్ టైం పనిచేయుటకు హౌస్ వైఫ్స్ రిటైర్డ్ పర్సన్స్ కావలెను. మంచి ఇన్సెంటివ్ + కమీషన్ కలదు. కోటీశ్వరులు అవ్వాలనుకునే వారికి మంచి అవకాశం. ఫోన్ : 96662 82005 [V-11497]

■ చదువు వయసు అనుభవంతో నిమిత్తం లేకుండా స్త్రీ / పు టెలీకాలర్స్ మరియు డోర్ టు డోర్ ఏజెంట్లు : కనీవిని ఎరుగని సపోర్ట్, మంచి జీతం మరియు ఇన్సెంటివ్స్. ఫోన్ : 94925 24807 [V-797106]

■ మీరు ఉన్న చోటు నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తూ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో అధిక ఆదాయం సంపాదించవచ్చు. (పార్ట్ / ఫుల్ టైం) 100% ఎటువంటి ఫీజులు ఉండవు. సంప్ర : 97015 05819 [V-797097]

■ ప్రముఖ విద్యా సంస్థ కొరకు డేటా కలెక్షన్ టీమ్, ఫీల్డ్ సూపర్‌వైజర్స్, ఆయాలు మరియు టీచర్స్ అర్జెంట్‌గా కావలెను. స్త్రీలు మాత్రమే. గాజువాక / కూర్మన్నపాలెం. ఫోన్ : 70367 67527 [V-6355]

■ Wanted Male Vice Principals, Marketing Incharges and Counselors Qualification: Any Degree / B.Tech / P.G, Age: 30 to 45 years, Salary Upto: 30,000/- Location: Vizag. Contact: 8008557071 [G-4950]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం జీ.18K.ఫోన్ 9640258899/9640468899. [HA-1041]

సినిమా వార్తల కోసం లాగ్ఆన్ అవ్వండి www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

- అద్దెకు
- అమ్మకం
- రియల్ ఎస్టేట్
- ఫర్నీచర్స్
- ఆటోమొబైల్స్
- కంప్యూటర్స్
- సర్వీసెస్
- కావలెను

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

అనకాపల్లి	:9010546644
యలమంచిలి	:9951602901
చోడవరం	:9010210265
నర్సీపట్నం	:9010234557
పాడేరు	:9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

నేటి నుంచి ఆంధ్ర, బెంగాల్ రంజీ మ్యాచ్

రంజీ ట్రోఫీలో ఆంధ్ర తొలి మ్యాచ్ విశాఖలోనే..



విశాఖ స్పోర్ట్స్: నేటి నుంచి దేశవాళీ మెన్ క్రికెట్ రంజీ ట్రోఫీ సీజన్ ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా బెంగాల్ జట్టుతో ఆంధ్రా జట్టు తొలి మ్యాచ్ వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ స్టేడియంలోనే ఆడనుంది. మొత్తంగా రంజీ ట్రోఫీలో 32 జట్లు తలపడుతుండగా ఎలైట్ బీ గ్రూప్‌లో ఆంధ్రా జట్టు ఆడుతుంది. ప్రతీ మ్యాచ్ నాలుగేసి రోజులు జరగనుండగా ఇరు జట్లు రెండేసి ఇన్నింగ్స్ ఆడనున్నాయి.

ఆంధ్ర జట్టులో విశాఖ కుర్రాళ్లు

ఆంధ్ర జట్టులో నలుగురు విశాఖ కుర్రాళ్లు స్థానం సాధించారు. వీరంతా గతంలోనూ రంజీల్లో ఆంధ్ర జట్టుకు ఆడినవారే. రికీబుయ్ టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగనుండగా నితీష్‌కుమార్ ఆల్‌రౌండ్ ప్రతిభ చూపనున్నాడు. శశికాంత్ మీడియం పేస్‌తో ఇన్నింగ్స్ ప్రారంభించనుండగా మనీష్ బ్యాట్‌తో పాటు స్పిన్‌తో బంతిని గింగిరాలు తిప్పనున్నాడు. హనుమ విహారీ జట్టుకు నాయకత్వం వహిస్తుండగా బ్యాట్ ఝళిపించేందుకు అశ్విన్ హెబ్బర్, రషీద్, గిరినాథ్, జ్ఞానేశ్వర్ సిద్ధమవుతున్నారు. ప్రశాంత్ మిడిలార్డర్‌లో ఇన్నింగ్స్ చక్కదిద్దేందుకు హనుమకు తోడుకానున్నాడు. శశికాంత్ కుడిచేతి వాటంతో, పృథ్వీ ఎడమ చేతి వాటంతో బౌలింగ్ ప్రారంభించనున్నారు. గిరినాథ్‌రెడ్డి, లలిత్, స్టీఫెన్ చెలరేగే బంతులు వేయనున్నారు. ఆల్‌రౌండర్‌గా షోయబ్ ఉండనే ఉన్నాడు. స్థానిక ఆటగాడు భరత్ ప్రస్తుతం దక్షిణాఫ్రికా జట్టుతో ఆడే భారత్ జట్టుతో ఉండటంతో కె.పృథ్వీరాజ్ వికెట్ల వెనుక నిలవనున్నాడు. బెంగాల్ జట్టుకు మనోజ్ తివారీ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు.

తేదీ	ప్రత్యర్థి జట్టు
జనవరి 5-8	బెంగాల్
12-15	ముంబయి
19-22	అసోం
26-29	చత్తీస్‌గఢ్
ఫిబ్రవరి 2-5	బీహార్
9-12	ఉత్తరప్రదేశ్
16-19	కేరళ

ఆంధ్ర ఆడే మ్యాచులివే..

ఆంధ్ర జట్టు ఏడు ప్రత్యర్థి జట్లతో పలు వేదికల్లో తలపడనుండగా.. తొలి మ్యాచ్ వైఎస్సార్ స్టేడియంలోనే జరుగుతుంది. లీగ్ దశలో నాలుగు గ్రూప్‌ల్లో పోటీలు జరగనుండగా.. ఆయా గ్రూప్‌లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు నాకవుట్‌కు అర్హత సాధిస్తాయి.

దళారులకు అమ్మొద్దు

- జీసీసీ డివిజనల్ మేనేజర్ దేవరాజు
- కాఫీ రైతులకు సూచన

చింతపల్లి రూరల్: కాఫీ గింజలను దళారులకు అమ్మి మోసపోవద్దని స్థానిక జీసీసీ డివిజనల్ మేనేజర్ పి.దేవరాజు సూచించారు. మండలంలో పెద్దూరు,కొమ్మంగి గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. రైతుల నుంచి కాఫీ గింజలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాఫీ రైతులకు జీసీసీ అధిక ధరలు చెల్లిస్తోందన్నారు. కిలో పార్చిమెంట్ రూ.280, చెర్రీ రూ.145, రొబస్టా రూ.70 చెల్లిస్తోందన్నారు. విక్రయించిన రైతులకు రెండు రోజుల్లో వారి ఖాతాల్లో నగదు జమ అవుతోందన్నారు. అమ్మకానికి సిద్ధం చేసి సమాచారం అందిస్తే వారి వద్దకు వెళ్లి కొనుగోలు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

సారా అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

రాజవొమ్మంగి: మండల కేంద్రం రాజవొమ్మంగిలో గ్రామానికి చెందిన మచ్చ ప్రసాద్‌బాబు గురువారం సారా అమ్ముతూ పట్టుబడినట్లు ఎస్ఐ వెంకయ్య తెలిపారు. అతని నుంచి పది లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు. కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించిందని ఎస్ఐ పేర్కొన్నారు.

సాగర పరిక్రమతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు



మత్స్యకారులకు చెక్కు అందజేస్తున్న కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాల, చిత్రంలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ మురుగన్, రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

మహారాణిపేట: సాగర పరిక్రమ కార్యక్రమంతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు రానున్నాయని, మరింత ఆర్థిక భరోసా లభించనుందని కేంద్ర మత్స్య,పశు సంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాల పేర్కొన్నారు. ఫిషింగ్ హార్బర్‌లో గురువారం 10వ సాగర పరిక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. మత్స్యకారుల అభ్యున్నతికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. తీరప్రాంతాల్లోని పర్యటించి మత్స్యకారుల సమస్యలు తెలుసుకున్నానని, దీంతో పాటు రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి అప్పలరాజు తనకు పలు విషయాలు చెప్పారని, వాటిని త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కేంద్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్, రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజులతో కలిసి కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాలా హార్బర్‌లో జెట్టీలను పరిశీలించారు. అనంతరం 39 మంది మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రూ.23.50 లక్షల రుణాల చెక్కును అందజేశారు. చేపల రవాణా వాహనాలు, ఫిష్ ఆంధ్రా యూనిట్లు, లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్ యూనిట్లు, ఓపెన్ సీ కేజెస్ యూనిట్లను అందజేశారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సాగర పరిక్రమ ఎంతో గొప్ప కార్యక్రమమన్నారు. కేంద్ర మత్స్య శాఖ జాయింట్ సెక్రెటరీ నీతూ ప్రసాద్, ఎల్.డి.ఎం .శ్రీనివాసరావు, శాసన మండలి సభ్యులు పద్మశ్రీ, మత్స్య శాఖ కమిషనర్ కన్నబాబు, మత్స్యకారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ విజయ్ చందర్, డీసీసీబీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఎస్.రమణ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.99086 11188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 92466 11933 & 98660 27578.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు **స్వాధీనం** చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (**SARFAESI** చట్టం 2002 క్రింద) **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ వివాన్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్: **శ్రీమతి మధు కొచ్చర్, భర్త: శ్రీ విజయ కొచ్చర్** షాపు నెం.2, 4, సెక్టార్-2, షాపింగ్ కాంప్లెక్స్, స్టీల్‌ప్లాంట్, ఉక్కునగరం, విశాఖపట్నం-530032. **శ్రీ విజయ కొచ్చర్ (హామీదారు), తండ్రి: హీరాలాల్ కొచ్చర్,** డి.నెం.9-8-143, గాజువాక చిట్‌ఫండ్ ఎదురుగా, జోగవానిపాలెం, కన్య థియేటర్ దగ్గర, గాజువాక, విశాఖపట్నం-530026.

డిమాండ్ నోటీసు తేది: 24-06-2022 బకాయి మొత్తం: **తేది.24-06-2022** నాటికి **రూ.1,69,00,365/-** + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
విశాఖపట్నం, పరవాడ మండలం, కలపాక గ్రామ పంచాయితీ, సర్వే నెం.134/8 లోని 2879.80 చ.గు.ల నివాస స్థలం అందు డి.నెం. 7-781తో గల భవనం.(**రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4713/2016, తేది:19-08-2016 ప్రకారం**). **హద్దులు: తూర్పు:** బి.టి.రోడ్డు, **దక్షిణం:** శ్రీగుర్రం మూలయ్య గారి భూమి, **పడమర:** శ్రీ జి.ధర్మయ్య గారి భూమి, **ఉత్తరం:** బి.టి.రోడ్డు.

రిజర్వు ధర : రూ.78,00,000/-	ధరావత్తు : రూ.7,80,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 24-01-2024 — సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:05-01-2024 నుండి 23-01-2024 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్ : https://www.mstcecommerce.com/auctionhome/ibapi, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక -1 : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం MSTC బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% **TDS**ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 04-01-2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా